## ప్రసంగము 12

# ఇచ్చుటకు దేవుడిచ్చిన పరిపూర్ణమైన పద్ధతి

## (1 కొరింథీయులకు 16:1, 2)

క్రైస్తవత్వము ఒక ఇచ్చుచుండు "మార్గమై" ఉన్నది. అది దేవునితో మొదలయ్యింది: "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16). మనము రక్షణను దేవుడు ఉచితముగా ఇచ్చిన ఒక వరముగా పొందుకొన్నాము (ఎఫెసీయులకు 2:8, 9; రోమీయులకు 6:23). క్రైస్తవులమైన మనము ఇచ్చుచున్నవారమై యుండవలెనని కోరబడుచున్నాము: "పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యము" అని యేసు చెప్పాడు (అపొస్తలుల కార్యములు 20:35). ఇచ్చుచుండువారముగా, మనము ఇతరులకు – మన పొరుగువారికిని స్నేహితులకును మరియు పేదలకును – సహాయము చేయుచుండవలెను. అన్నిటిని మించి, మనము దేవునికి ఇచ్చుచున్నవారమై ఉండవలెను.

దేవుని ప్రజలు దేవునికి ఎల్లప్పుడును ఇచ్చుచుండినవారై యుండిరి. దేవుని యాజకుడైన మెల్కీసెదెకునకు, అబ్రాహాము కొల్లగొట్టబడిన సొమ్ములోనుండి దశమ భాగమును ఇచ్చాడు (ఆదికాండము 14:18, 20; హెబ్రీయులకు 7:4). ఇశ్రాయేలీయులు మోషే ధర్మశాస్త్రము చొప్పున దశమ భాగమును ఇవ్వవలెనని కోరబడిరి. దీనికి తోడుగా, వారు స్వేచ్ఛార్పణములను మనఃపూర్వకముగా ఇవ్వవలెనని ప్రోత్సాహింపబడిరి. ఉదాహరణకు గుడారము నిర్మింపబడు నిమిత్తము వారు స్వేచ్ఛార్పణములను ధారాళముగ ఇచ్చారు (నిర్గమకాండము 35:29; 36:4–7). వారు కోరబడినట్లుగా దేవునికిచ్చుటకు దేవుని ప్రజలు విఫలులైనప్పుడు, దేవుని ప్రవక్తల చేత వారు తప్పుపట్టబడి నిందింపబడ్డారు (మలాకీ 3:8, 9). యేసు పుట్టినప్పుడు, తూర్పు దేశమునుండి వచ్చిన జ్ఞానులు మిక్కిలి విలువైన కానుకలు తెచ్చారు (మత్తయి 2:10, 11). ఆయన పరిచర్య చేయుచుండిన సమయంలో విశాల మనస్సుతో పుష్కలముగా వ్యయము చేసి కొందరు తెచ్చిన బహుమానముల గూర్చి యేసు మరియు ఆయన శిష్యులు ఎంతో ప్రభావితులయ్యారు (యోహాను 12:1–8). ఆదిమ సంఘము దాని ధారాళ దాతృత్వము విషయంలో ధన్యకరమైనదిగా ప్రసిద్ధిగాంచినదైయుండినది (అపొస్తలుల కార్యములు 4:34, 35; 2 కొరింథీయులకు 8:1–5). కాబట్టి క్రైస్తవులైనవారు కేవలము దేవుని నుండి దీవెనలు పొందుకొనుటకొరకు మాత్రమే ఆశించుచుండకూడదు, కానీ దేవునికిచ్చుచున్నవారమై కూడ యుండవలెను.

అలాగైతే దేవునికివ్వడమేలా? మనము దేవునికి ఇవ్వవలసిన విషయములను కట్టుదిట్టముచేయు కొన్ని సూత్రములు బైబిలులోని అనేక చోట్ల సూచింపబడియున్నవి; కానీ 1 కొరింథీయులకు 16:1, 2లో దేవునికిని ఆయన సంఘమునకును ఇచ్చుటలో మనము పాటించవలసిన ఒక పద్ధతిని గమనించగలము. ఈ వాక్యభాగమును మనము "ఇచ్చుటకు దేవుడిచ్చిన పరిపూర్ణమైన పద్ధతిగా"[1] పరిగణించుచు అధ్యయనము చేద్దాము.

మనము ఆయనకిచ్చుటకును తద్వారా సంఘ కార్యకలాపములకు అవసరమైన ఆర్థిక సహాయమును అందజేయుటకను దేవుడు ఒక పద్ధతినిచ్చి దానిని మనము పాటించవలెనని ఆశించుచున్నాడు. ఈ పద్ధతి ఏమైయున్నదో ఏమి కాదో మనము సంక్షిప్తముగా సంగ్రహించవచ్చును.

*సంఘ కార్యకలాపములకు అవసరమైన ఆర్థిక సహాయమును అందించుటకు దేవుని పరిపూర్ణ పద్ధతి* ఒక రకమైన పేకాట ఆడుట లేదా ఆలయ ప్రాంగణములో అమ్మకములను కొనసాగించు అంగళ్లను నిర్వహించుట, ధన సహాయం కొరకు వ్యాపారవేత్తల దరిజేరి వారిని యాచించుట, లేదా వ్యాపార కలాపములలో సంఘము సహితము కలిసిపోవుట కాదు. ఏది సరైన పద్ధతి కాదు ఏది ఔను అని మనకెలా తెలుస్తుంది? క్రొత్త నిబంధన సంఘములో ఆర్థిక అవసరతలు తలెత్తినప్పుడు, ఆయా అవసరములను సంఘ సభ్యులు సమర్పించిన స్వేచ్ఛార్పణలు సమకూర్చాయి.

*సభ్యులు సమర్పించిన అర్పణల ద్వారా సంఘ కార్యకలాపములకు* కావలసిన ఆర్థిక సహాయమును సమకూర్చుట దేవుని పరిపూర్ణమైన పద్ధతై యున్నది. కొంత సొమ్మును పొదుపుచేయుచు ఇతరులకు సహాయమునందించుట గూర్చి సభ్యులు తాపత్రయపడుచున్నవారై యుండునట్లు సంఘ నాయకులు వారిని ప్రోత్సహించవలెను. ఆ తరువాత సభ్యులు అత్యంత సందర్భోచితమైన సంఘ సహాయక చర్యలను చేపట్టుచు, సరైన తీరులో ఇచ్చు దిశగా వారిని ఈ ప్రోత్సాహకరములు నడిపించవలెను. ప్రోత్సాహకరములు ముఖ్యమైనవే, కానీ సముచితమైన చర్యలు సహితము ప్రాముఖ్యమైనవై యున్నవి. మనకు సరైన స్ఫూర్తి మాత్రమే సరిపోదు. కానీ మనము సరైన చర్యలను చేపట్టుటకూడ జరుగవలెను.

ఇచ్చుటకు సంబంధించినంత వరకు మనము చేయాల్సిన సరైన విషయమేమైయున్నది? మనము దేవునికిచ్చు విషయములో ఈనాడు పాటించవలెనని ఆయన ఆశించుచున్న పద్ధతి 1 కొరింథీయులకు 16:1, 2లో ఇవ్వబడియున్నది.

## పరిపూర్ణమైన ఉద్దేశము[2]

"*పరిశుద్ధుల కొరకైన* చందా విషయమైతే" అనంటూ (16:1)[3] పౌలు ఇచ్చుట గూర్చిన తన చర్చను మొదలుపెట్టాడు. "ఎందుకు ఇవ్వవలెను?" అను ప్రశ్నకు ఈ పదజాలము సమాధానము నిచ్చుచున్నది.

కొరింథీయులు దేవునికిచ్చారంటే వారు భౌతికమైన వనరులతో దీవింపబడవలెననునది వారి ఉద్దేశము కాదు. ఎంతో కొంత ఇచ్చువారు ఎంతో కొంత పొందుకొందురని ఈ వాక్యభాగము వాగ్దానము చేయుటలేదు - సరికదా, బైబిలులోని ఏ ఇతరమైన వాక్యభాగము కూడ చేయుట లేదు. ఆలాగైతే, కొరింథీయులు ఎందుకివ్వవలసి యుండెను? ఎందుకనగా యెరూషలేమునందుండిన బీదలైన విశ్వాసులకు ఆర్థిక సహాయము అవసరమై యుండింది.[4]

ఈనాడు క్రైస్తవులెందుకివ్వవలెను? (1) దేవుడు మనకిచ్చాడు గనుక మనము తిరిగి ఆయనకివ్వవలెనని ఆశించుచు ఇవ్వవలెను (2 కొరంథీయులకు 8:9; 9:15). మనము ఆయనను ప్రేమించుచున్నట్లయితే, ఆయన మహిమపర్చబడవలెనను ఆశతో మనము ఆయనకు తప్పనిసరిగా ఇచ్చుటకు ఆతురపడుదుము. (2) కొరింథు సంఘము విషయములో

వలెనే, మనము కూడ ఇవ్వవలెనని దేవుడు కోరుచున్నాడు గనుక మనము ఇవ్వవలెను. మనము ఇవ్వవలెనని ఆయన ఆజ్ఞాపించియున్నాడు, గనుక మనము ఆయన మాటకు లోబడవలెనని ఆశించుచున్నాము. అంతమాత్రమేగాక, మనము ఇవ్వవలెనని దేవుడు కోరుచున్నాడను వాస్తవము. అది మనకే మంచిదను భావమును సూచించుచున్నది. (3) అవసరములు తీర్చబడవలెను గనుక మనము ఇవ్వవలెను. ఒక సంఘమైయుండి అది న్యాయసమ్మతముగా చేయగలిగిన సత్కార్యమేదైనను, సఫలీ కృతముగా సాధంచబడునట్లు ఇచ్చుటకు క్రైస్తవులు సహకరించవలెను. మనము ఇచ్చుట వలన సంఘము సరైన విధంగా దేవుని ఆరాధించుటకును, సభ్యులను ఆధ్యాత్మిక సత్తువగలవారినిగా చేయుటకును, ఆపదలలో ఉన్నవారిని ఆదుకొనుటకును, సువార్తను స్వదేశ విదేశాల్లో ప్రకటించుటకును సంఘమునకు ఒక సాధనము సమకూర్చుబడును. మనము ప్రభువు దినమున ఇచ్చుట, కేవలము సంఘము యొక్క ఆదాయవ్యయములకు సంబంధించిన ఒక అంచనాకు సరిపడవలెనని ఇచ్చుటలేదు. మనమందరమును కలిసి ఆరాధించగలుగుటకును, దౌర్భాగ్యులకు చేయూత నిచ్చుటకును, సువార్త ప్రకటించుటకును సాధ్యము కావలెనను ఉద్దేశముతో మనము ఇవ్వవలెను!

## పరిపూర్ణమైన సమయము

కొరింథీయులు "వారములోని మొదటి దినమున" (KJV) ఇవ్వవలెనని పౌలు చెప్పాడు. "ఎప్పుడివ్వవలెను?" అను ప్రశ్నకు ఈ మాటలతో పౌలు సమాధానమిచ్చుచున్నాడు.[5]

మనము వారములోని మొదటి దినముననే ఎందుకివ్వాలి? స్పష్టంగా ప్రభువు రాత్రి భోజనములో పాల్గొనగల్గునట్లు క్రైస్తవులు ఈ దినమున ప్రభువు దినమున – కూడుకొను చుండిరి గనుక ఈ దినము ఏర్పాటు చేయబడినది (అపొస్తలుల కార్యములు 20:7; ప్రకటన 1:10 చూడు). సక్రమతయే ప్రధాన సూత్రము. క్రైస్తవులు అప్పుడప్పుడు లేదా ఏదైనా ఒక ప్రత్యేక సందర్భములో ప్రత్యేక కానుకలు తీయబడినప్పుడు ఇచ్చుటకంటె ప్రతివారము ఇచ్చుట సుచితము మరియు అది మేలుకరము.

ఇచ్చుట విషయంలో క్రైస్తవులు ప్రతి వారము ఇచ్చుట ఒక ఉత్తమోత్తమమైన ప్రణాళికయై యున్నది ఎందుచేతనంటే నెలాఖరున వచ్చు బిల్లులు చెల్లించుటకు సరిపడునంత మొత్తము సంఘము యొద్ద ఉండునని అది అభయమునిచ్చును. అదే సమయంలో, ఎవరు కూడ వ్యక్తిగతముగా పేరాసగలవారై యుండకుండునట్లు అది సహాయం చేస్తుంది. మన దగ్గర ఉన్న సొమ్ములో నుండి కొంత భాగమును, క్రమము తప్పక, మొదట దేవునికిచ్చినప్పుడు మనము ఆ సొమ్ము మనదనుకొనుటకు అవకాశములు తక్కువౌతాయి. క్రమము తప్పక ఇచ్చుట వలన ధారాళముగా ఇచ్చుటకు కూడ సులువౌతుంది.

క్రమము తప్పక ఇచ్చుట గూర్చి వాని అంతరాత్మ ప్రబోధముల ప్రభావముతో పనులు చేయువాడు అతడు స్వస్థలంలోగాక మరెచ్చటనైనను ఉన్నప్పుడు సహితము తన తల్లి సంఘమునకే ఇచ్చుచుండును. మనము మన స్వస్థలమునుండి దూర ప్రదేశములో ఉన్నప్పుడు, మనము ఇంటి అద్దె (నగరపాలక ఆస్తి పన్ను) చెల్లింపబద్ధులమై యున్నాము. గనుక సంఘమునకు ఇవ్వవలసిన ఇటువంటి అనివార్యమైన కార్యములను సొమ్మును ముందుగానే సంఘమునకు చెల్లించుటద్వారా గాని, లేదా తిరిగి వచ్చిన తరువాత ఎక్కువ ఇచ్చుట ద్వారా గాని చేయునట్లు సిద్ధముగా ఉండుటకు మనము అంగీకరించవలసియున్నది. సంఘ పనులు

మరియు వ్యయములు మనము స్వస్థలంలో ఉన్నా మరొక చోట ఉన్నా అవి కొనసాగుచునే ఉండును గనుకను, మనము సంఘములో భాగమైయున్నాము గనుకనూ, మనము ఆ వ్యయములకు సరిపడే సొమ్ము సంఘమునకు ఎల్లప్పుడు – మనము మన స్వస్థలంలో లేనప్పుడు సహితము – అందుబాటులో ఉండునట్లు చూచుట మన బాధ్యతాయుతమైన భాగమైయున్నది.

## పరిపూర్ణులైన ప్రజలు

"*మీలో ప్రతివాడును*... నిలువ చేయవలెను" అని పౌలు చెప్పాడు. "ఎవరు ఇవ్వవలెను?" (నొక్కి చెప్పింది నాది) అను ప్రశ్నకు పౌలు ఈ మాటల్లో సమాధానమిచ్చుచున్నాడు.

అందరు గృహనిర్వాహకులై యున్నారు. అందరు లోబడవలెను. అందరు మొదట దేవుని రాజ్యమును వెదకవలెను (మత్తయి 6:33). సంఘములోని ప్రతి సభ్యుడు సంఘము నిమిత్తమై ఏదో ఒకటి లేదా ఎంతో కొంత దోహదంచేస్తూనే ఉంటాడు. ఇవ్వవలెనను అవసరత వర్ధిల్లుచున్న ప్రతి ఒక్కరికి వర్తిస్తుంది. వీరిలో ధనికులున్నారు మరియు దరిద్రులున్నారు; వివాహితులున్నారు మరియు అవివాహితులున్నారు; స్త్రీలున్నారు మరియు పురుషులున్నారు; యౌవనులున్నాడు మరియు వృద్ధులున్నారు. తల్లిదండ్రులు మాత్రమే కాదు గాని వారి క్రైస్తవులైయున్న పిల్లలు కూడా ఉన్నారు.

అదే సరే కానీ ఎవరైనా కూడా ఏమీ ఇవ్వలేనంత పేదవారై యుంటారా? ఒకరు వర్ధిల్లనట్లయితే, అతడు లేదా ఆమె ఇవ్వవలసిన అవసరత లేదు. లేదంటే, ఒకరు బీద విధవరాలు (మార్కు 12:41–44) మరియు నిరుపేదలైన మాసిదోనియ సంఘములకు చెందినవారు (2 కొరింథీయులకు 8:1–5). ప్రదర్శించినట్లుగా ఏమీ ఇవ్వలేనంత పేదవారై యుండరు. ఈ వాస్తవము ప్రపంచములోని ప్రతి ప్రదేశములోనున్న ప్రతి ప్రజలకు సందర్భశుద్ధిగల సంగతై యున్నది. ఆదాయము వచ్చు ప్రతి క్రైస్తవుడు దేవునికి ఇచ్చుట ఆశీర్వాదకరము.

## పరిపూర్ణమైన స్థలము

ఆ తరువాత, "మీలో ప్రతివాడు తన యొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను" అని పౌలు చెప్పాడు. ఈ ఆజ్ఞను అనుసరించుటకు క్రైస్తవుడు సంఘము యొక్క సామాన్య కోశాగారములో నిధులుండునట్లు కొంత సొమ్మును పొదుపు చేయవలసి యుండినది. మనము సంఘములో ఇవ్వవలెనని తెలియజెప్పుచూ ఇది "ఎక్కడ ఇవ్వవలెను?" అను ప్రశ్నకు సమాధానమిచ్చుచున్నది.

ఈ పదాభిప్రాయమును కొందరు సందేహిస్తారు. పౌలు వచ్చునాటికెల్లా నిధులు ఒక్క చోట పోగుచేయబడి యుండునట్లు ప్రతి సభ్యుడు తన వంతుకు కొంత సొమ్మును పొదుపు చేయవలెనని మాత్రమే పౌలు చెప్పుచుండెనని వారు నమ్ముదురు. ప్రతి ఒక్కడు కొంత సొమ్మును పొదుపు చేయుచు ఇంటి యొద్ద నిలువ ఉంచుట ద్వారా ఈ ఆజ్ఞలను పాటించవలెనని మాత్రమే పౌలు చెప్పుచుండునట్లయితే ఆయన "ప్రతి ఆదివారము" అని ఒక నిర్దిష్ట దినమును ఎందుకు పేర్కొన్నట్లు?

సంఘమునకు దేవుడు ఒప్పజెప్పిన పనిని: నశించినవారిని రక్షించుట, వారిని

రక్షింపబడినవారుగానే కాపాడుట. అవసరములలో ఉన్నవారికి సహాయమును అందించుట మొదలైన పనులు సంఘము కొనసాగించగలుగునట్లు, సంఘమునకు ఇవ్వవలెనన్నది అనివార్య కార్యమైయున్నది. మనము సంఘమునకు వారములోని ప్రతి మొదటి దినమున ఇచ్చుట ద్వారా, మనము ప్రభువునకిచ్చుచున్నాము. మరియు మనము సంఘమును, దేవుని రాజ్యమును మొదట వెదకుచున్నవారమౌదుము.

ప్రతి ఆదివారమున ఇవ్వవలెనను ఈ ఆజ్ఞ మనము ఇతర సమయాల్లో గాని లేదా ఇతర లేదా ఇతర అవసరముల నిమిత్తము గాని ఇవ్వకూడదని చెప్పుట లేదు. కానీ ప్రభువు దినమున ఇచ్చుట సంఘమునకు తోడ్పడు ఏర్పాటు నిమిత్తము ఆమోదింపబడిన సక్రమ పద్ధతియై యున్నదని మాత్రం ఖచ్చితంగా సూచించుచున్నది. క్రైస్తవులు ఇక్కడ చెప్పబడుచున్న దానిని మించి ఇచ్చుటకు అవకాశములు లేకపోలేదు. అట్లయినను వారములోని ప్రతి మొదటి దినమున సంఘమునకిచ్చుట మన మొదటి బాధ్యతయై యున్నది. క్రీస్తునుండి సంఘమును గాని సంఘము నుండి క్రీస్తును గాని వేరు చేయజాలము; కాబట్టి, సంఘమునకు ఇచ్చుచున్నామంటే క్రీస్తునకు ఇచ్చుచున్నామనియే అర్థము.

## పరిపూర్ణమైన అనుపాతము

క్రైస్తవుడు "తాను వర్ధిల్లిన కొలది" ("దేవుడు వానిని వర్ధిల్లజేసిన ప్రకారము"; KJV) ఇచ్చుచుండవలెను. ఈ ఉపవాక్యములో, "మనము ఎంత ఇవ్వవలెను?" అను ప్రశ్నకు పౌలు సమాధానమిచ్చుచున్నాడు.

మనము వర్ధిల్లుచుండు ప్రకారము ఇచ్చుచుండవలెనని ఈ విషయము సూచించుచున్నది. మనము వాడుకొనగా మిగిలిన దానిలో నుండి కాదు లేదా మనకు ఏమీ లేదన్నట్లు కాదు. మనకు ఈ సందేశము అవసరమైయున్నది. సంఘ సభ్యులు ధరించు వస్త్రములు మరియు ఆభరణములు మరియు ఉపయోగించు వాహనముల ఆధారంగా వారి ఆర్థిక పరపతిని గూర్చి ఎవరైనా ఒకరు న్యాయమైన అభిప్రాయాన్ని చెప్పుటకు ప్రయత్నించినట్లయితే, మనమంతా కూడ ధనవంతులమేననియు నిరుపేదలమేమీకాదనియు ఊహించుకొనగలరు. ఏదిఏమైనా, ఇదే వ్యక్తి మనము ఇచ్చే చందాను ఆధారం చేసికొని మన ఆర్థిక పరపతిని గూర్చి తన అభిప్రాయమును ఏమని తెలియజెప్పగలడు? మనమే ఏదో పెద్ద అవసరములో ఉన్నామని చెప్పడా? మనము వర్ధిల్లినామనియు దేవుడు మనలను వర్ధిల్లజేయుచున్నాడను వాస్తవమును మనము ఇచ్చుచున్నది ప్రతిబింబించవలెను.

సంఘము విధించు దాని ననుసరించిగాని లేదా చట్టప్రకారమైన ఒక నియమము చొప్పునగాని మనము ఇవ్వవలెనని కాదు. కానీ మనము కొంత నివృత్తిని ఇవ్వవలసి యున్నదను సలహాను కూడ పౌలు మాటలు సూచించుచున్నవి. ఈ రోజుల్లో మనము పాత నిబంధన క్రింద జీవించుట లేదు; మనము దశమ భాగము, లేదా పది శాతము నివ్వవలెనను ఒక నియమము క్రిందలేము అట్లయినప్పటికిని, మనము మన ఆదాయములోనుండి ఇవ్వవలసిన ఆ నివృత్తి, లేదా శాతము ఎంత అని మనము తీవ్రముగా ఆలోచింపబద్ధులమై యున్నాము. Mac Layton యిలా చెప్పుచున్నాడు,

> నూతన నియమము మన కొరకు శాసనము చేత నియమింపబడిన ఒక నిశ్చయమైన నివృత్తిపై ఆధారపడియున్నది కాదు, కానీ మనమే, ప్రేమయను ధర్మసూత్రమును ఆధారం

చేసికొని నియమించుకొనిన నిశ్చయమైన శాతమై యున్నది.

మనము ఎంత ఇవ్వవలెనను నిర్ణయము తీసికొను భాగ్యము మనకే అనుగ్రహింపబడినవారమై యున్నాము. అలాగైతే ఆ బాధ్యత ఎంత గొప్పదో ఒకసారి ఆలోచించండి! దేవుడు మనయందుంచుచున్న తన నమ్మకమును గూర్చి ఒకసారి ఆలోచించండి! ఈ స్వేచ్ఛ మన పేరాసను కప్పిపెట్టు ఒక పైగుడ్డ కాకుండునట్లు మనము అప్రమత్తముగా ఉందామా. (1 పేతురు 2:16.)[6]

క్రైస్తవుడు తన ఆదాయములోనుండి ఏదైన ఒక శాతము చొప్పున ఇవ్వవలెనని పరిశుద్ధ సత్యవేదము ప్రత్యేకించి చెప్పుటలేదు. గనుక మనము దేవునినుండి ఉచితముగా పొందుకొనుచున్న వాటి గూర్చి, దేవుడు మననుండి ఆశించుచున్న వాటి గూర్చి, మరియు మనము చేయగలిగినవి/చేయవలసిన దాని గూర్చి మనము గంభీరముగా ఆలోచన చేయవలెను. ఆ తరువాత, అంతే గంభీరముతో, మనము ఆయనకు ఇచ్చుటకు సంబంధించి దేవునియెడల ఒక నిబద్ధతను చేసికొనవలెను.

క్రైస్తవుడు "దేవుని యొద్ద దొంగిలకూడదు" ఆ దొంగతనము నానా విధములుగా జరుగవచ్చును. (1) గత వార్షిక వేతనము మొత్తము ప్రకారము మనము సంఘమునకు ఇచ్చినట్లయితే, అనుపాతమును అనుసరించుచు ఇవ్వవలెనను సూత్రమును మనము ఉల్లంఘించుచుందుము. మనము ప్రస్తుత ఆదాయమును ఆధారంచేసికొనుచు ఇచ్చుచుండవలెను. (2) మనము ఆరాధనలకు వెళ్లకపోవుటనుబట్టి ఇచ్చుటకు మనము విఫలులమైనప్పుడు, మనము ఆయనకు ఇవ్వవలసిన దాని విషయములో దేవుడు మోసము చేయబడుచున్నాడు. దేవుని అడ్డంపెట్టుకొని దేవుని పేరు చెప్పుకొని మనము ప్రయోజనము పొందుకొనకూడదు. (3) ఒకే కుటుంబములోని ఇద్దరు సభ్యులు ఉద్యోగములు చేయునప్పుడు, సహజంగానే కుటుంబ ఆదాయముపెరుగుతుంది గనుక ఇవ్వవలసిన మొత్తము కూడ అదే నిష్పత్తిలో పెరగవలెను. (4) మనము మన సామర్థ్యము చొప్పున కాకుండా ఏదో ఒక నిష్పత్తి చొప్పున ఇవ్వవచ్చును. మనకు వచ్చు ఆదాయములో నుండి మనము 20% ఇవ్వవలసినవారమై యుండగా 1% ఇవ్వకూడదు. అనేక సంఘాల్లో 10% మంది సభ్యులు చందాలోని 90% ఇచ్చుచుందురు – మరియు వారు సంఘ సభ్యులలో అంత గొప్పవారేమి అయియుండకపోవచ్చును. ఒక సగటు క్రైస్తవుడు తన ఆదాయములోనుండి 4% ఇచ్చుచుండునని అంచనా వేయబడినది. అలాగైతే ఇది సరిపోతుందా? క్రమము తప్పక మరియు అనుపాతమును అనుసరించుచు ఇచ్చుట సాధ్యమే. కానీ మరీ కొంచెమే ఇవ్వడములో గల అర్థమేమిటి?

"ఒక యౌవనుడు తన తండ్రి దగ్గరకు వచ్చి, 'నాన్నా, నాకు కొంత డబ్బు ఇవ్వగలవా?' అని అడిగాడు. 'ఇవ్వగలను బాబూ' అంటూ, 'నేను నీకు ఎంత తక్కువ ఇవ్వవలెను?' " అని అడిగాడు. తండ్రి మనము కొన్ని పర్యాయములు దేవునికిచ్చేది కూడ ఇదే విధానంలో ఉంటుంది.

### ముగింపు

క్రైస్తవ్యం, ఇచ్చుచుండు ఒక "మార్గమై" యున్నది. ఈ లెక్క చొప్పున, మన ప్రభువు యొక్క విధానము ఆధునిక విలువలతో ఘర్షణం పడుచున్నది. అధిక సంఖ్యాకులైన ప్రజలు

ఎంత సేపు "నాకు–మాకు రావాలి/కావాలి" లేదా "నేను/మేము పొందుకోవాలి" అనుదానినే వారి ధ్యేయంగా కలగియున్నారు. మనము ధారాళముగా ఇచ్చినట్లయితే, దేవుడు మనలు బహిరంగముగా ఆశీర్వదించునని కొందరు మతసంబంధమైన గుంపులు బోధించుచుందురు. బైబిలులో ఇటవంటి వాగ్దానమేదియును లేనప్పటికిని వాస్తవమునకు, మనము దేవుని సూచనల మేరకు ఇచ్చుచున్నట్లయితే వర్ధిల్లుచుందుము.

మనము పొందుకొవలెనను ఉద్దేశముతో ఇవ్వకూడదు. దానికి మారుగా, మనము దేవునికి లోబడుటకు, ఆయనకు మన కృతజ్ఞతను తెలియజేసికొనుటకు, మేలు చేయుటకు ఇవ్వవలెను. మనము ఇచ్చుటనుబట్టి ఫలితంగా మనము పొందుకొనునదేదైనను అది మనము అనుకొనని ఆశించని ఆశీర్వాదమై యుండవలెను. మనము ఇచ్చుచు దేవునికి లోబడుట ద్వారా వచ్చు ప్రతిఫలము తప్ప, మరి ఏ ప్రతిఫలమునైనను పొందుకొనవలెనను ఎటువంటి ఆలోచనయైనను ఆశయైనను లేకుండా ఇవ్వవలెను.

---

సూచనలు

[1]ఈ పాఠము కొరకైన శీర్షిక Mac Layton, *"This Grace Also"* (Dallas: Christian Publishing Co., 1964), 41-55లో గల అధ్యాయం నుండి అనుకూలింపజేసుకొనబడినది, ఆయన రచించిన పాఠములో ఇవ్వబడిన ప్రధాన అంశములేమనగా, "పరిపూర్ణమైన సమయమము," "పరిపూర్ణులైన ప్రజలు," "పరిపూర్ణమైన స్థలము," "పరిపూర్ణమైన సమకూర్పు," "పరిపూర్ణమైన ఉద్దేశము" (2 కొరింథీయులకు 9:7). "పరిపూర్ణమైన అనుపాతము," మరియు "పరిపూర్ణమైన ప్రదర్శన" (2 కొరింథీయులకు 9:7; 9:5; 8:12). [2]చందాను పోగుచేయుట వెనుకనుండు నిర్దిష్టమైన సూత్రములు ఈ వాక్యభాగములో తెలియజెప్పబడినవి: "వారములోని ప్రతి మొదటి దినమున" – క్రమముగా; "మీలో ప్రతి ఒక్కడు" – సర్వతో ముఖముగా, లేక సార్వత్రికముగా; "నిలువ చేయుము" – పద్ధతి ప్రకారమైన పోదుపు; "తాను వర్ధిల్లిన కొలది" – అను పాతముననురించుచు "నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండా" – స్వేచ్ఛగా, బలవంతముగా కాదు. (Adapted from C. H. Talbert, *Reading Corinthians: A Literary and Theological Commentary on 1 and 2 Corinthians* [New York: Crossroad, 1987], 105.) [3]కొరింథీయులు పౌలును అడిగిన ప్రశ్నలతో సంబంధము కలిగియున్నదని స్పష్టముగా తెలియజేయుచున్న ఈ వచనము యొక్క ప్రారంభమునకును ఇతర వాక్యభాగములకును మధ్య గల పోలిక (1 కొరింథీయులకు 7:1; 7:25; 8:1; 12:1) చందాను పోగుచేయవలసిన ఈ సంగతి గూర్చి కొరింథు సంఘము ఒక ప్రశ్న అడిగినందున అభిప్రాయమును కలుగజేయగలదు. [4]చందా పోగుచేయుట గూర్చిన ఇదే విషయము 2 కొరింథీయులకు 8 మరియు 9 అధ్యాయాల్లో కూడ చర్చింపబడింది. సహోదరత్వములో సమైక్యతను ప్రోత్సాహించవలెననునదే యెరూషలేములో నుండిన యూదుల సంఘమునకు సహాయము చేయునట్లు వారు ఇవ్వవలెనని ఈ అన్యజనుల సంఘములను ప్రోత్సాహించుటలో పౌలు కలగియుండిన ఉద్దేశములో ఒకటై యుండినది, ఏదిఏమైన, ఆయన 1 కొరింథీయులకు 16లో చేసిన విజ్ఞప్తి యెరూషలేములో నుండిన విశ్వాసుల అవసరతపై ఆధారపడియున్నది. దీనికి తోడుగా, పౌలు వచ్చినప్పుడు వారు ప్రత్యేకముగా మరలా చందాను పోగుచేయవలసిన అవసరత ఏర్పడకుండుటకు ప్రతి వారము పోగుచేయుటలో గల ఉద్దేశమై యుండినదని కూడ చెప్పుకోవచ్చును: "నేను వచ్చినప్పుడు చందా పోగుచేయబడకుండ ... మీలో ప్రతి ఒక్కడును కొంత సొమ్ము నిలువ చేయవలెను" అని ఆయన చెప్పాడు (KJV). [5]1 కొరింథీయులకు 16:1, 2 వచనములు సంఘము ప్రతి వారములోని మొదటి దినమున చందా పోగుచేయవలెనని చెప్పుచున్నవా అని కొందరు ప్రశ్నిస్తారు. [6]Layton, 51.